

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 26 | జులై | 2023 | పేజీలు : 6


## నల్గొండ జిల్లా నూతన కలెక్టర్గా ఆర్ వి కర్ణన్



**నల్గొండ**
**జులై25 (మనం ప్రతినిధి )**

నల్గొండ జిల్లా కలెక్టర్ గా ఆర్వి కర్ణన్ నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది జారీ చేసింది. ఇక్కడ కలెక్టర్గా పని చేసిన వినయ్ కృష్ణారెడ్డిని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

## లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి



**సూర్యాపేట**
**జూలై 25 మనం ప్రతినిధిః**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజల ను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీలోని 27వ వార్డు ఆర్కె గార్డెన్, మునగాల, నడిగుడెం, అనంతగిరి మండలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... జిల్లాలో అధికంగా వర్షాలు కురుస్తున్నందున వాగులు, కుంటలు వర్షపునీటితో నిండు కుండలా ఉన్నందున పశువుల కాపరులు అటుగా వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో మూసి ఉధృతంగా ప్రవహిస్తుందని మూసి పరివాహాక ప్రాంతాల ప్రజలను సురక్షితంగా ఉండేలా చూడాలన్నారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందున అంటువ్యాధులు ప్రభలకుండా చూసుకోవాలని, వైద్యాధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. కార్పోరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కోన్నారు. పాత విద్యాలయాలు కురవడాన్ని ముందే గ్రహించాలని, అందుకు తగిన చర్యలను చేపట్టాలని, మెరుగైన విద్యతో పాటు పిల్లలకు ఆటలలో తర్ఫీదు ఇవ్వాలన్నారు. నడిగుడెం ఎంపిడిఓ కార్యలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మిషన్ భగీరథ ట్యాంక్లను, అదేవిధంగా ఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించి గుత్తేదారులు, అధికారు లకు పలు సూచనలు చేశారు. ఆయనతో మున్సిపాలిటీ కమీషనర్ రామాంజురెడ్డి, తహాసిల్దార్ లు, ఎంపిడిఓలు, జిపి సెక్రటరీలు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.


## ఆరోగ్య మహిళా కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి... కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి




**వేములపల్లి**
**జూలై 25 ( మనం న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆరోగ్యము,సంక్షేమం కోసం చేపట్టిన ఆరోగ్యమహిళ కేంద్రాలను సమర్ధవంత ంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ సుచరితతో ఆరోగ్య మహిళా కేంద్రంలో అందించే వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళ ఆరోగ్యకేంద్ర ాలకు అధిక సంఖ్యలో మహిళలు వచ్చేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారు.ఆరోగ్య కేంద్రంలో మహిళలకు అందిస్తున్న వైద్య సేవలతో పాటు ఓపి, స్క్రీనింగ్ పరీక్షలు చేసిఎంతమందికి మందులు ఇచ్చి ఎంతమందిని చికిత్సకు రిఫరల్ చేశారు అనే అంశాలపై వివరణ అడిగి తెలుసుకున్నారు. మెడికల్ ఆఫీసర్ సుచరిత మహిళా ఆరోగ్య కేంద్రంలో ఇప్పటివరకు 1895 మంది మహిళలకు స్క్రీనింగ్ చేసి 588 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షల రిపోర్టులను పరిశీలించి వారికి మందులు అందజేసి అవసరమైన వారికి రిఫరల్ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రకాల పరీక్షలను టీ దయాగ్నస్టిక్ ద్వారా పూర్తి చికిత్సను అందించాలన్నారు. ప్రధానంగా మహిళల్లో వచ్చే 8 రకాల వ్యాధులు అవి క్యాన్సర్ స్క్రీనింగ్ సూక్ష్మ పోష లోపాలు మూత్రనాల ఇన్ఫెక్షన్స్ రుతుస్రావ సమస్యలు మోనోపాజ్ నిర్వహణ శరీర బరువు నిర్వహణ మొదలగు వ్యాధులకు పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య కేంద్రం సేవలను అధిక సంఖ్యలో మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కేసా రవి, డాక్టర్స్ సుచరిత,చందన, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీను, సూపర్వైజర్ అబ్దుల్లా పాల్గొన్నారు

## కలెక్టర్ ఆకస్మీక తనిఖీ



**నడిగుడెం జూలై 25 మనం న్యూస్ః** గ్రామాల్లో శానిటేషన్పై ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయితీ కార్మికులు నిరవదిక సమ్మె చేస్తున్నందున పల్లెల్లో మంచినీటి సౌకర్యం, శానిటేషన్ వీధీలైట్ల ఏర్పాటు, పల్లె ప్రకృతి నిర్వాహణకు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ధరణి పోర్టర్ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ పోర్టర్ ద్వారా అన్ని రకాల మాడ్యూల్స్, టిడిపిలు ధరణి ట్రాన్జెక్షన్స్, భూసమస్యలు పెండింగ్లో ఉన్నట్లెయితే వాటిని వెంటనే పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. అలాగే ఓటర్ నమోదు పై అవగాహన కల్పించాలని, ఎలక్షన్ పిర్యాధులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాల్సిందిగా సూచించారు. మనఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. పాఠశాలలో శిథిలావ స్థలో ఉన్న తరగతి గదుల్లో విద్యార్థులను కుర్చోబెట్టకుండా జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు. వర్షాలు భారీగా కురుస్తున్న కారణంగా ఎప్పటికప్పుడు ప్రజలకు సంబంధిత అధికారులంతా అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి కలెక్టర్ ఉపాధ్యాయుడుగా విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతకుల జ్యోతి, సర్పంచ్ నాగలక్ష్మీ, ఎమ్మార్వో నాగేశ్వర్రావ్, ఎంపిడిఓ ఎర్రయ్య, ఎపిఓ లింగారెడ్డి, ఎంఈఓ సలీం, ఉపాధ్యాయులు శోభన్బాబు, తదితరులు పాల్గోన్నారు.

## పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియపై సమావేశం



**భువనగిరి, జూలై 25 (మనం న్యూస్):**

మంగళవారం నాడు ముఖ్య ఎన్నికల అధికారి, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ వారి అదేశాల ప్రకారము ఎన్నికల ప్రిపరేషన్ లో భాగంగా పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియపై మంగళవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి, పోలీస్ డిప్యూటీ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ. భాస్కరరావు, రెవెన్యూ డివిజన్ అధికారులు అమరేందర్, ఉపేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్లు వెంకట్ రెడ్డి, శివరాం రెడ్డి, ఇడి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, తహసిల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.నాగేశ్వర చారి, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, అధికారులు పాల్గొన్నారు.

# ధరఖాస్తుల సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించాలి

**సూర్యాపేట జూలై 25 మనం ప్రతినిధి:** ఓటర్ నమోదు ప్రక్రియలో మార్పులు చేర్పులలో వచ్చే ధరఖాస్తు సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించాలని చీఫ్ ఎల క్ట్రోలర్ అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఎన్నికల నిర్వాహణ లో భాగంగా రెండో విడుత స్పెషల్ సమ్మరి రివిజన్‌పై ఉన్నత ఎన్నికల అధికారులతో కలిసి విడియో కన్ఫిరేన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... జిల్లాల వారిగా ఫామ్ 6 ద్వారా కొత్త ఓటర్ నమోదు ధరఖాస్తులు, ఫామ్ 7 ద్వారా వచ్చిన అభ్యంతరాల ధరఖాస్తులు, ఫామ్ 8 ద్వారా మార్పులు, చేర్పులు ధరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ నెల 27 వరకు అన్ని క్లైమ్‌లను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ..... ఫామ్ 6 ద్వారా కొత్త ఓటర్ నమోదు ధరఖాస్తులు 19825, వీటిలో 13346 ధరఖాస్తులను పరిశీలించామని, మిగిలిన 1479 ధరఖాస్తులను, పామ్ 7 ద్వారా 619 ధరఖాస్తులు, ఫామ్ 8 ద్వారా 3575 ధరఖాస్తులను ఈ నెల 27 వరకు పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్‌డిఓలు సూర్యనారాయణ, జగదీష్‌రెడ్డి, ఎట



శ్రీదేవి, తహసిల్దార్‌లు వెంకన్న, శ్రీనివాస్ శర్మ, జయశ్రీ, రామ్ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి సేవలు చిరస్మరణీయం: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాలునాయక్

**.......గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళి**



**చింతపల్లి జూలై25(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దెంది పాపిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే నేనావత్‌బాలునాయక్ అన్నారు. గొల్లపల్లి గ్రామంలోని వారి స్వగృహంలో మంగళవారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట డీసీసీ ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, చింతపల్లి సర్పంచి ముచ్చర్ల యాదగిరి, గడ్డం పురుషోత్తం రెడ్డి, ఎంపీటీసీ కొండూరి భవానీ పవన్ కుమార్, చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషన్, పాపానాయక్ పాల్గొన్నారు.

## ఆగస్టు 31వరకు అడ్మిషన్లు



**సూర్యాపేట టౌన్ జూలై 25 మనం న్యూస్:** ఓపెన్ ఇంటర్ అడ్మిషన్‌లు 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఆగస్టు 31 వరకు విద్యార్థులు ధరఖాస్తును ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చునని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆధార్ కార్డు, పదవ తరగతి మెమో, టిసి, క్యాస్ట్ సర్టిఫికెట్, ఫోటోతో కళాశాలను సంప్రదించాలన్నారు.

## మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పడంలో పూర్తిగా విఫలం




**సూర్యాపేట టౌన్ జూలై 25 మనం న్యూస్:** మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య జరిగిన ఆదిపత్య పోరులో మహిళలను వివస్త్రలను చేసి అత్యాచారం చేయడం దేశం మొత్తం సిగ్గుతో తలదించుకోవడమేనని, రాష్ట్రంలో శాంతి నెలకొల్పడంలో పూర్తిగా విఫలమైందని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యద ర్శులు మల్లు నాగార్జునరెడ్డి, బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆయా పార్టీల రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను వ్యతిరేకిస్తు శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేస్తు పట్టణంలోని రాఘవప్లాజా నుండి వాణిజ్యభవన్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రధాని మోదీ దిష్టబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... మణిపూర్‌లో పోలీసులు, సైన్యం కళ్లముందే ఇంతటి దారుణాలు జరుగుతంటే అరికట్టలేని రాష్ట్ర బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండే వీలులేదని, సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో కమిటీని వేసి విచారణ జరిపించాలని, మహిళలపై సాముహిక అత్యాచారలకు పాల్పడిన గుండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు కొలిశెట్టి యాదగిరి, మట్టిపెల్లి సైదులు, ధనుంజయ్‌నాయుడు, వెంకన్న, రజిత, సైదమ్మ,మల్లేశ్వరీ, రవి, శేఖర్, శ్రీకాంత్, రాములు, ప్రభాకర్, సాయికుమార్, వెంకటేశ్వర్లు, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## గోడ గడియారాలు పంపిణి

**సూర్యాపేట టౌన్ జూలై 25 మనం న్యూస్:** గడపగడపకు జగదీష్‌న్న గోడ గడియారాల పంపిణి కార్యక్రమాన్ని స్థానిక 34వ వార్డులో కౌన్సిలర్ మడిపెల్లి విక్రం మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధికి చిహ్నంగా ఎప్పటికి గుర్తుండిపోయేలా వార్డు ప్రజలకు గడియారాలను పంపిణి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాహేర్, షేక్ నయిమ్, ఉస్మాన్,



సోమిరెడ్డి, మల్లారెడ్డి, అమర్, కిషన్, శ్రీకాంత్, జమీర్, రాజు, ఉపేందర్, పాల్గొన్నారు.

## పాఠశాలల పని వేళలను ఉపసంహరించుకోవాలి

**సూర్యాపేట టౌన్ జూలై 25 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల పని వేళలను మారుస్తు విద్యాశాఖకు ఉత్తర్వులను జారి చేసిందని, ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు చాలావరకు గ్రామీణ ప్రాంతాలనుండి వస్తుంటారని, వారి తల్లిదండ్రులు త్వరగా పిల్లలను తయారు చేసి పాఠశాలలకు పంపించి, రోజువారి పనులకు వెళతారని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన పాఠశాలకు విద్యార్థుల సంఖ్య తగ్గే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకునేముందు ఉపాధ్యా సంఘాలు, తల్లిదండ్రులతో, మేధావులతో, పాఠశాల యాజమాన్యలతో విస్తృతంగా చర్చలు జరిపి, తద్వారా వచ్చే సారంశంతో పనివేళలను మార్పు చేయాలని, అదేదికాకుండా హడవుడిగా ఇలాంటి ఉత్తర్వులు జారీ చేయడం సరైనదికాదన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాశన



**చింతపల్లి జూలై 25(మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని ఘడియాగౌరారం గ్రామంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు మంగళవారం అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు అంగన్వాడీ టీచర్ వెంకటమ్మ మాట్లాడుతూ...కేంద్రానికి వచ్చే చిన్నారులకు, గర్భిణీలకు సక్రమంగా పౌష్టికాహారం అందించి క్రమశిక్షణతో చిన్నారులకు విద్యనేర్పిస్తున్నానారు. బాధ్యతాయుతంగా పని చేసి చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చెప్పాడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## గొడకొండ్లలో బ్యాగుల పంపిణీ



**చింతపల్లి జూలై 25(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలో జై భారత్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానికులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జై భారత్ కార్యదర్శి రాజు మాట్లాడుతూ....ఖదిజ్ఞాసి దీక్ష అనేది మనిషీ వ్యక్తిత్వాన్ని సమాజంలో వ్యవరించే ప్రవర్తనలో మార్పు కల్ల చేసే లక్షణమన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తికీ అహంకారం, ద్వేష, పగ, మోహం తదితర సమస్యలను దీక్ష చేయడం ద్వారా ఎంతగానోఉపయోగపడుతుందన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుప్పరి పార్వతమ్మ, జంగమ్మ, యాదమ్మ, పద్మ రాణి పాల్గొన్నారు.

## మెస్ చార్జీలను పెంచిన సిఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు




**సూర్యాపేట టౌన్ జూలై 25 మనం న్యూస్:** ప్రభుత్వ గురుకులాలలో మెస్ చార్జీలను 26 శాతం పెంచినందుకు సిఎం కేసిఆర్‌కు జడ్పీ 6 స్థాయి సంఘ సమావేశం(సాంఘిక సంక్షేమం) చైర్మన్ బాణాల కవిత కతజ్ఞతలను తెలిజేశారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో గురుకులాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందుకు తగినట్లుగా జిల్లాలోని అన్ని గురుకులాలలోని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యతోపాటు మంచి ఆహారం, శుద్ధమైన నీరు, అందించాలని, అదే విధంగా విద్యార్థుల వసతి గృహాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, శానిటేషన్ చేయాలని, వర్షకాలంలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, జడ్పీటిసి జీడి బిక్షం, ఎస్సీ కార్పోరేషన్ అధికారి శిరిష, గురుకులాల ప్రధానోపాధ్యాయులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని బాలిక పైన అత్యాచారం కేసులో నిందితుని10 సంవత్సరాలు జైలు జరినామా

**– జిల్లా ఎస్పీ కె అపూర్వ రావు**

**నల్గొండ– జులై 25 (మనం ప్రతినిధి )** :మానసిక వికరాంగురాలు మతిస్థిమితం లేని బాలిక పైన అత్యాచార కేసులో నిందితునికి భారతీయ శిక్షాస్మృతిలోని 376(2) సెక్షన్ ప్రకారం శిక్షార్హమైన నేరానికి గౌరవనీయ న్యాయమూర్తి బి.తిరుపతి (ఇంఛార్జి) గారు మహిళా కోర్టు కమ్ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి 10 సంవత్సరాల పాటు కఠిన కారాగార శిక్ష, మరియు జరిమానా విధించినట్లు జిల్లా యస్.పి గారు తెలిపారు. ..వివరాలలోకి వెళితే తేదీ 31/12/2021 రోజున నిందితుడు చిందాల సుధీర్ కుమార్ఏబాబు రావు, ఎల్లయ్య, వయస్సు: 56 సంవత్సరాలు, కులం: ఎస్సీ (మాదిగ), హొటల్ కార్మికుడు, శ్రీ రామ్ నగర్ కాలనీ, ప్రతిక్ రెడ్డి మెమోరియల్ కళాశాల రోడ్ నల్గొండ. అనే వ్యక్తి తన ఇంటి పక్కన ఉండే మతి స్థిమితం సరిగా లేని అమ్మాయి ని ఇంట్లో ఎవరులేని సమయంలో తన ఇంట్లోకి తీసుకుని వెళ్ళి బలవంతంగా ఆమెపై మాన భంగం చేశాడని బాధిత మహిళా సోదరి పిర్యాదు చేయగా నిందితుని పైన 376(2) సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి సరియైన ఆధారాలు కోర్టుకి అందజేయగా నేడు విచారణ అనంతరం నిందితుడు సుదీర్ కి 10 సంవత్సరాల పాటు కఠిన కారాగార శిక్ష, మరియు 1000 జరిమానా విధించారు. 1000 రూపాయలు చెల్లించడానికి విఫలమైతే, అతను 1 నెల సాధారణ జైలు శిక్షను అనుభవించవలసి అని తెలిపారు. ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టుకి అందజేసి నిందితుని శిక్ష పడే విధంగా చేసిన అప్పటి



ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ వి.బాలగోపాల్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, గోపి, ఇన్‌స్పెక్టర్ ఆప్ పోలీస్, . సత్యనారణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, జి వెంకట రమణా రెడ్డి, షేక్ చంద్‌పాషా,కోర్టు లైజేనింగ్ ఆఫీసర్ : వి.శ్రీను, గార్లను జిల్లా ఎస్పీ గారు అబినందిచినారు.

# సంగెం బ్రిడ్జీ నిర్మాణం చేపట్టాలి



**తుంగతుర్తి జూలై 26 మనం న్యూస్:** మండల పరిధిలోని సంగెం గ్రామం నుండి సూర్యాపేటకు వెళ్లే రోడ్డుపైనున్న బ్రిడ్జిని వెంట నే నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. మంగళవారం వరద నీరు ప్రవహిస్తున్న బ్రిడ్జిని పరిశీలించి మాట్లాడుతూ..... గతంలో బ్రిడ్జిని దాటే ప్రయత్నంలో ఎంతో మంది ప్రజలు కొట్టుకోని పోవడం, మృతి చెందడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయని, గత సంవత్సరంలో అన్నారం గ్రామవాసి సత్తె యాదవ్‌కూడా బ్రిడ్జి వలన మృతి చెందడం జరిగిందని, రెండు చక్రాల వాహనం, కారు, ట్రాక్టర్ వంటివి ఈ వాగు నీటి దాటికి కొట్టుకోని పోవడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు వెంటనే బ్రిడ్జిని నిర్మించి ప్రజల ప్రాణాలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సురేష్, సిద్దిరామ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన దుండగులు



**పెన్ పహాడ్ జూలై 25 మనం న్యూస్:** మండల పరిధిలోని పోట్లపాడు గ్రామంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు ముఖానికి మసి, రంగు, బుడిదను పూసి అవమానించారని టిఎమ్మార్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు పుట్టల శ్రవణ్‌కూమార్ తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అజ్ఞానంతో కూరుకుపోయినవారే ఇలాంటి పనులను చేస్తారని, అంబేద్కర్ ఏ ఒక్క సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని తెలుసుకోవాలని, భవిష్యత్‌లో ఇలాంటి అవమాన సంఘటనలు జరుగకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, సీతరాములు, హీమకార్‌రెడ్డి, సైదులు, నాగార్జున, రాకేష్, రాంబాబు, ఆసీఫ్, శంకర్, శరత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ( అటానమస్) నల్లగొండ గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకునికి డాక్టరేట్



**నల్గొండ– జులై 25( మనం న్యూస్ ) :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నల్గొండ కు చెందిన గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు శ్రీ సుంకరి రాజారామ్ గారికి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ లభించింది. ఇందులో భాగంగా “ఇన్ఫర్మేషన్ సీకింగ్ బిహేవియర్ అండ్ యాటిట్యూడ్ ఆఫ్ యూజర్స్ ఇన్ నేషనల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూషన్స్, హైదరాబాద్ : ఏ స్టడీ” అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించడం జరిగింది. దానికి ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ సైన్స్ విభాగం నుండి డాక్టరేట్ పట్టా ఇవ్వడం జరిగింది. తమకళాశాలకు చెందిన గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు శ్రీ రాజారామ్ గారికి డాక్టరేట్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గన్ శ్యామ్ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహార పంపిణీ

**నల్గొండ, జులై 25 (మనం న్యూస్)** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు అల్పాహార పంపిణీ అభినందనీయమని41 వ వార్డ్ కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీల్స్ ఆన్ మీల్స్ 385వ రోజు సందర్భంగా ఆయన పాల్గొని పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు సందర్భంగాప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల కుటుంబ సభ్యులకు అల్పాహారం పంపిణీ చేసి సేవ చేసుకునే భాగ్యం దక్కించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న శ్వేత బాలాజీ నాయక్ రమణారెడ్డి సరస్వతి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కేసాని కవిత, రవీందర్ రెడ్డి, ఏరాల ప్రభాకర్ రెడ్డి, కోడే సతీష్ కుమార్, సిరిగిరి వెంకట్ రెడ్డి,గట్టుపల్లి అశోక్ రెడ్డి, పిచ్చయ్య, శివకుమార్,ఎల్ వి యాదవ్ పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి**



**బీబీనగర్: జులై24, (మనం న్యూస్) :** మండలంలోని జియపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 207లో 14 ఎకరాలైన ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని బయటకు తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక మహిళా సంఘాల సభ్యులతో కలిసి మట్టి తవ్వకాలు జరిపిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వయం ఉపాధి కోసం గ్రామ మహిళా సంఘాల సభ్యులకు పాల కేంద్రం ఏర్పాటు చేసుకునేందుకు కేటాయించిన భూమి నుంచి మట్టిని తరలించి సొమ్ము చేసుకోవడం దారుణమని విమర్శించారు. ఇంత జరుగుతున్నా స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, రెవెన్యూ అధికారులు కనీసం స్పందించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు ఆముదాల రాజేందర్, జమీలాపేట గ్రామ శాఖ అధ్యక్షుడు దర్శన్, ఓబీసీ జిల్లా నాయకులు నాశబోయిన సాయి, బొర్రా వెంకటేష్, సందీప్, అనిల్, క్రిష్ణ, దయాకర్, శ్రీనివాస్, మహిళా సంఘం సభ్యులు వరిగంటి మమత సునంద, సంతోష, సుమలత, రమాదేవి, కవితా, మైబీ, లక్ష్మీ, శమిమ్, సంతోష,పద్మిని, అన్నపూర్ణ, మానస, శోబారాణి, భూమి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభంజనంలా పీఆర్‌టీయూ తెలంగాణ సభ్యత్వ నమోదు



**నల్గొండ – జులై 25 (మనం న్యూస్ ) :** ఈ రోజు రాష్ట్ర సంఘం ఇచ్చిన షెడ్యూల్ మేరకు నల్గొండ పట్టణంలో ని పానగల్ హైస్కూల్, మర్రిగూడ, చర్లపల్లి ,చిట్యాల మండలం లోని చిట్యాల, మునుగోడు పాఠశాలలో మెంబర్షిప్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ గారు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ మారెడ్డి అంజిరెడ్డి గారలు ప్రారంభించారు... ఈ సందర్భముగా వారు మాట్లాడుతు సభ్యత్వం తీసుకున్న ప్రతి ఉపాధ్యాయుడిని కంటికి రెప్పలాగా కాపాడుకుంటామ్ అని,పేరుకొని పోయిన సమస్యల పై త్వరలో పోరాటం చేసి సాదించుతాం అని....త్వరలో బదిలీలు ప్రమోషన్స్,సీపీస్ రద్దు,పెండింగ్ ముఖ్యంగా అనాలోచితంగా పాఠశాలల సమయాన్ని మార్చిన నిర్ణయాన్ని తిరిగి వెనక్కి తీసుకునేలా తెలంగాణ రాష్ట్ర సంఘం ప్రయత్నం చేస్తుంది,పోరాటం చేస్తోంది అని అన్నారు.... ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కందిమల్ల కృష్ణారెడ్డి, శంకర్ మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ధర్మానాయక్ ,అండం శ్రీనివాసులు, శ్రీ శివ కుమార్ ,యాదయ్య గార్లు పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర బాధ్యులు శ్రీ చనగాని యాదయ్య గౌడ్, రేపాక నరసింహారెడ్డి, పోలే వెంకటయ్య యాదగిరి రెడ్డి జనగాం వెంకన్న గౌడ్ మరియు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, కడారి కృష్ణ, వనం లక్ష్మీపతి, పూల లక్ష్మణ్ ,రేపల్లె శరత్, విజయ్ కుమార్ రెడ్డి బత్తిని భాస్కర్ గౌడ్, నరసింహ, ఆర్ సి రెడ్డి, అద్దంకి సునీల్, గోపాల్ గౌడ్, దండంపల్లి లక్ష్మీనారాయణ ,మచ్చ రఘు, భాస్కర్ గౌడ్ అబ్బగోని నాగయ్య బద్రీనాథ్ యాదవ్, జూలకంటి సుధాకర్ రెడ్డి మరియు కార్యకర్తలు, నాయకులు కూడా పాల్గొన్నారులి

## నాయి బ్రాహ్మణులకు కటింగ్, షేవింగ్ కిట్లు పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య



**ఆత్మకూర్ (ఎం), జూలై 25 (మనం న్యూస్):** ఆలేరు నియోజకవర్గం మోట కొండూరు మండల కేంద్రంలో మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో నాయి బ్రాహ్మణులకు కటింగ్ మరియు షేవింగ్ కిట్లను టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య మంగళవారం పంపిణీ చేశారు. మోటకొండూర్ మండలంలోని అన్ని గ్రామాల నాయి బ్రాహ్మణుల తో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. వారికి ఏ కష్టం వచ్చిన నేను ముందు ఉంటానని తెలిపారు. మీరు రాజకీయాల్లో ముందు ఉండాలని, పని చేసే నాయకుడికి పట్టం కట్టాలన్నారు. మనమంతా ఐక్యమత్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. నాయి బ్రాహ్మణులు కూడా ఉదయం నుండి రాత్రి వరకు నిలబడి కష్టపడతారని ప్రభుత్వం వెంటనే 50 ఏళ్లకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఎవరికి ఎక్కడ ఆపద వచ్చిన నేను అదుకుంటా అని తెలిపి కటింగ్, షేవింగ్ కీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిరిబోయిన మల్లేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి గంగాపురం మల్లేష్, మాజీ ఎంపీపీ వీసం వెంకటేశ్వర్లు, బ్లాక్ అధ్యకులు గుడిపాటి మసూదన్ రెడ్డి, యాదగిరి గౌడ్, ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు మదర్ గౌడ్, చాడ శశిధర్ రెడ్డి, రఘునాధ రాజు, సీలా బాలకృష్ణ, ఏనుగంటి శర్మ, రాజు యాదవ్, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ జహంగీర్, ఉప సర్పంచులు మహేందర్ రెడ్డి . ప్రభాకర్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు రేగు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు , నాయి బ్రాహ్మణులు, తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**మోత్కూర్, జులై 25(మనం న్యూస్ ):** మోత్కూర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం స్థానిక ఆర్యవైశ్య భవన్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులుగా కాగితాల నర్సిరెడ్డి, వెలిమినేటి జహంగీర్, నూతన అధ్యక్షులుగా ఎస్ ఎన్ చారి ,ఉపాధ్యక్షుడిగా గుంటి ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా మోత్కూర్ ప్రదీప్ శర్మ, సహాయ కార్యదర్శిగా పంగ నర్సింగరావు, కోశాధికారిగా దబ్బేటి సోంబాబు, కార్యవర్గ సభ్యులుగా కూరేళ్ల వెంకటేష్, ఈదునూరి కృష్ణ, కాపర్తి సైమన్,ధబ్బేటి రమేష్,గాదనబోయిన నాగరాజు, గుండు ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎస్ ఎన్ చారి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి కి,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు చేపూరి అనిల్, ఎండి షాకీర్ ,ఆకవరం శ్రీనివాస్ చారి, మాశెట్టి వెంకన్న, వారాల రాకేష్ ,బొడిగె శ్రీహరి,అవిశెట్టి యాదగిరి, గంట శ్రీనివాస్ రెడ్డి,బోయిని వెంకట్, కూరెళ్ళ విష్ణు, బిల్లపాటి మహేందర్ రెడ్డి , నర్రె సురేష్ ,ముషం శ్రీనివాస్, జిట్ట రాములు, గోపాల్ దాస్ సాయి, పోచం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి పండుగలో పాల్గొన్న చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**భువనగిరి, జూలై 25 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామ సర్పంచ్ ఎలిమినేట్ కృష్ణ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం ఎల్లమ్మ తల్లి పండుగ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్, సామ రాజేందర్ రెడ్డి, కుతాడి సురేష్, వల్లపు విజయ్, దండబాయిన బాలరాజు, దోసపటి హరీష్, సందీప్, బొబ్బలు నరేందర్ రెడ్డి తదతరులు ఉన్నారు.

## ఆహార పదార్థాలు శుభ్రంగా ఆరోగ్యవంతంగా ఉండాలి: డాక్టర్ సుమన్ కళ్యాణ్



**భువనగిరి, జూలై 25 (మనం న్యూస్) :** భువనగిరి పట్టణం లోని పలు హోటల్స్ పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి ఆకస్మికంగా దాడులు జరిపారు. హోటల్స్అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు వారి దగ్గర నుంచి ఆహారం శాంపిల్స్ ను సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్ కు పంపించారు. సేకరించిన ఆహారం శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని ప్రజలకు అందించే ఆహారపదార్థాలు శుభ్రంగా ఆరోగ్యవంతంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హెచ్చరించారు.

## కేసీఆర్ నాయకత్వంలోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం

- వచ్చే నెలలో హైదరాబాదులో ఉద్యోగుల నివేదన సభ
- మూడు డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వానికి వినతి
- టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్

**నల్గొండ -జులై 25( మనం న్యూస్ ):** కేసీఆర్ నాయకత్వంలోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం అవుతున్నాయని టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్ అన్నారు.తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యోగుల సదస్సును మంగళవారం పట్టణంలోని టీఎన్జీవోస్ భవనంలో జిల్లా అధ్యక్షుడు మంత్రాది శ్రావణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్,అసోసియేటక్షుడు సత్యనారాయణ గౌడ్ హాజరయ్యారు. వారికి టీఎన్జీవోస్ ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులు, సభ్యులు ఘనంగా స్వాగతం పలికి పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ బ్యాండ్ చప్పుల్లతో కేంద్ర సంఘం నాయకులను జిల్లా కార్యాలయానికి స్వాగతం పలికారు. కేంద్ర సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల ఎన్నో సమస్యలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పరిష్కరించుకున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మొదటి పిఆర్సిని 30శాతం ఫిట్మెంట్తో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని, ఈ ఏడాది జూలై 1 నుండి రెండవ వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయాల్సి ఉందని, నెల రోజులు గడిచినప్పటికీ పి ఆర్ సి ని ఏర్పాటు చేయకపోవడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. పిఆర్సిని ఏర్పాటు చేసి,నివేదిక వచ్చే వరకు ఐఆర్ ప్రకటించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు కల్పించిన ఈహెచ్ఎస్ పథకం ఏ కార్పొరేట్ హాస్పిటల్లోనూ అమలు కావడం లేదని, పిఆర్సి కమిషన్ నివేదిక ప్రకారం కొత్త ఈహెచ్ఎస్ ను అమలు చేయాలని,సిపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ మూడు డిమాండ్లతో ప్రభుత్వం వద్దకు వెళ్తామని చెప్పారు.కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం,జేపీఎస్ ల రెగ్యులరైజేషన్ ప్రక్రియ చేపట్టడం, వీఆర్ఏ వ్యవస్థని రద్దుచేసి వారికి ఆప్షన్లు ఇవ్వడం, ఉపాధి హామీ ఐకెపి లలో పని చేసే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం సంతోషదాయకమని అన్నారు. ఉద్యోగుల సమస్యలను నెరవేర్చడం పట్ల ప్రభుత్వానికి సానుకూలంగా ఉంటేనే డిమాండ్లు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే నెలలో హైదరాబాదులో ఉద్యోగుల నివేదన సభను నిర్వహించి ప్రభుత్వానికి తమ సమస్యలను తెలియజేస్తామని అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు వివిధ ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు



## పల్లె పల్లెకు కాంగ్రెస్ పాదయాత్ర లో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న వేదస్ వెంకయ్య



**నకిరేకల్, జూలై 25,(మనం న్యూస్):** పల్లె పల్లెకు కాంగ్రెస్ గడపగడపకు శ్రీధర్ రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ఈరోజు నకిరేకల్ పట్టణ కేంద్రంలో పలు వార్డుల్లో పర్యటించి,ప్రజల కష్ట,సుఖాలను తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య మరియు కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీధర్. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ గుణగంటి రాజు గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ టౌన్ అధ్యక్షులు ముద్దం విజయ్, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి ఎల్లయ్య, ఓబీసీ సెల్ నాయకులు సమ్మెట నాగరాజు గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుగిల్ల శంకర్ మరియు మహిళా కాంగ్రేస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాదారం తండాలో ఘనంగా తీజ్ వేడుకలు..

**- సంప్రదాయ దుస్తుల్లో మెరిసిన యువతులు..**



**బీబీనగర్: జులై25, (మనం న్యూస్) :** గిరిజనుల సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అయిన తీజ్ వేడుకలను మంగళవారం మాధారం తండాలో ఘనంగా జరుపుకున్నారు. చిన్నారుల మొదలు వృద్ధుల వరకు గిరిజనులు తమ సంప్రదాయ దుస్తులు ధరించి, ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మదన్ నాయక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాలాజీ తండాలో ఘనంగా శీతల పండుగ వేడుకలు



**అడవిదేవులపల్లి, జులై 25, (మనం న్యూస్ ):** అడవిదేవులవల్లి మండలం మొలకచర్ల గ్రామపంచాయతీ బాలాజీ తండాలో మంగళవారం ఘనంగా శీతల పండగ వేడుకలు.. నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా పడుతూ ఉండడంతో పంటలు పుష్కలంగా పండాలని కోరినారు.పశువు సంపద బాగుండాలని, ప్రజలం దరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు .అదేవిధంగా బంజారాలు ప్రతి ఏటా సాంప్రదాయంగా ఈ యొక్క శీతల పండగ జరుపుకుంటామన్నారు. శీతల భవాని తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు కోరుకున్నారు... ఈ కార్యక్రమంలో గిరిజన మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ స్టూడెంట్ సూసైడ్..!

- సెకండ్ సెమిస్టర్ లో రెండు సబ్జెక్ట్ లో ఫెయిల్..!
- మన స్థాపంతో సూసైడ్ చేసుకున్న వైనం

**మిర్యాలగూడ, జులై 25 (మనం న్యూస్) :** సెకండ్ సెమిస్టర్ ఎగ్జామ్ లో రెండు సబ్జెక్ట్ ల్లో ఫెయిల్ కావడంతో ఓ స్టూడెంట్ సముద్రంలో దూకి సూసైడ్ చేసుకున్నాడు. ఈ నెల 24వ రాత్రి ఏపీలోని వైజాగ్ బీచ్ లో స్టూడెంట్ డెడ్ బాడీ లభించడంతో మిస్సింగ్ మిస్టరీ చివరకు విషాదంగా ముగిసింది. బాధిత ఫ్యామిలీ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని వాటర్ ట్యాంక్ తండాకు చెందిన ధనావత్ ఊష్మ నాయక్ సైదమ్మ దంతులకు కార్తీక్(20) సాత్విక సంతానం. కాగా తండ్రి వ్యవసాయం చేస్తుండగా తల్లి కస్తూర్బా స్కూల్లో గెస్ట్ టీచర్ గా పని చేస్తోంది. కార్తీక్ హైదరాబాద్ సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రానికి చెందిన ఐఐటి కళాశాలలో వసతి గృహంలో ఉంటూ మెకానిక్ ఇంజనీరింగ్ విభాగంలో సెకండియర్ చదువుతున్నాడు. ఈ నెల 17న కళాశాలకు లీవ్స్ ఇచ్చారు. అయిన ఇంటికి రాకపోవడంతో పేరెంట్స్ ఫోన్ చేశారు. కళాశాల హాస్టల్ లోనే ఉన్న లంచ్ కి వెళ్తున్నానని కుమారుడు సమాధానం చెప్పాడు. అయితే 18వ తేదీన ఫోన్ చేస్తే మొబైల్ స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళనకు గురైన పేరెంట్స్ నేరుగా కాలేజీకి వెళ్లి కుమారుడి గురించి ఆరా తీశారు. కాలేజీలో లేకపోవడంతో కంది పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాగా పోలీసులు విచారణలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లోని సీసీ పుటేజ్ లను పరిశీలించారు. జన్మభూమి రైలు ఎక్కినట్లు గుర్తించారు. కాగా వైజాగ్ రైల్వే స్టేషన్ లో దిగి సమీపంలోని ఆర్కే బీచ్ కి వెళ్లినట్లు కనిపించింది. పోలీసులు ఇదే విషయాన్ని పేరెంట్స్ కు సమాచారం ఇచ్చారు. వైజాగ్ వెళ్లి అక్కడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి కార్తీక్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా 24వ తేదీన రాత్రి బీచ్ సమీపంలో మృతదేహం ఉందని సమాచారం వచ్చిందని తెలిపారు. అప్పటికే శరీర భాగాలు చిద్రమైపోయింది మృతదేహాన్ని పరిశీలించగా పాయింట్ జేబులో సెల్ లభించడంతో పరీక్షల్లో తప్పడంవల్లే మనస్థాపానికి గురైన కార్తీక్ బీచ్ వద్ద సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా భావిస్తున్నారు. అదృశ్యమైన నాటి నుంచి తిరిగి వస్తాడని



ఆశపడిన పేరెంట్స్ కు కొడుకు మృత దేహం నిర్జీవంగా కనిపించడంతో బోరున విలపించారు. పార్థివ దేహం పోస్ట్ మార్టం అనంతరం వాటర్ ట్యాంక్ తండాకు తరలించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు, రిలేషన్స్ భారీగా తరలివచ్చారు.



## మొహారం పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు 5000 రూపాయలు అందజేత : శేపూరి రవీందర్



**చిట్యాల, జులై 25(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో మొహారం పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు 5000 రూపాయలు అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ జడ్పీటీసీ చిట్యాల మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్. నకిరేకల్ నియోజకవర్గం లో అన్ని వర్గాల వారికి అన్ని కులాల వారికి అందుబాటులో ఉంటూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొహరం నిర్వహించే పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా చేపట్టే ధర్నాను జయవంతం చేయాలి

**చండూరు– జులై 25 (మనం న్యూస్ ) :** గట్టుప్పల గ్రామంలో నిర్మిస్తున్న కాంతి ఫార్మా లాబొరేటరీ అనుమతులు రద్దు చేసి కంపెనీ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ తెరటపల్లి గ్రామంలో బుధవారం జరిగే ధర్నాను విజయవంతం చేయాలని బి.ఆర్.ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం ప్రజలను కోరారు. గట్టుప్పల్ లో ఆయన మాట్లాడుతూ... కంపెనీ యాజమాన్యం ఇప్పటికైనా ఆలోచించి తమ పనులను నిలిపివేసి ప్రభుత్వం ఫార్మ కోసం ఏర్పాటు చేసిన ముచ్చర్లలో నిర్మాణాలు చేపట్టాలని కోరారు.

## బీజేపీ పార్టీలో చేరికలు



**బీబీనగర్: జులై25, (మనం న్యూస్) :** మండలంలోని రాయరావుపేట గ్రామంలోని వివిధ పార్టీల యువకులు బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు నాశబోయిన సాయి ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సాయి వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మెట్టు వినోద్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రధాన కార్యదర్శి ఎరుకుల శివ గౌడ్, కార్యదర్శి బండ శ్రవణ్, నాయకులు బొర్ర వెంకటేష్, ఎరుకుల దివాకర్, రంగోల్ల నవీన్, బండ వెంకటేష్, వడ్డే శివ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ కు వీల్ చైర్ ను అందజేసిన రాజమాత ఫౌండేషన్



**మోత్కూర్, జులై 25 (మనం న్యూస్) :** మోత్కూర్ మండలం పాలడుగు గ్రామానికి చెందిన పారుపల్లి చంద్రశేఖర్ కండరాల వ్యాధితో బాధపడుతుండడంతో.అడుగు ముందుకు వేయలేని పరిస్థితిలో ఉన్నాడని పాఠశాలకు కూడా పంపే పరిస్థితి లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాడని దాతలు ఎవరైనా స్పందించి వీల్ చైర్ ను అందించాలని తల్లిదండ్రులు దాతలను కోరారు ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన పారుపల్లి చంద్రశేఖర్ పరిస్థితిని తెలుసుకున్న రాజమాత ఫౌండేషన్. మంగళవారం పాటిమట్ల గ్రామానికి చెందిన ఉదయ్ రెడ్డి, మనోజ్ రెడ్డి,చంద్రశేఖర్ కు వీల్ చైర్ ను అందజేశారు

## భాజపా మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి పరామర్శ



**ఆత్మకూర్(ఎం), జులై 25 (మనం న్యూస్):** కూరెళ్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సుదగాని శ్రీహరి గౌడ్ కుమారుడు సుదగాని పవన్ కుమార్ కు ఇటీవల బైక్ యాక్సిడెంట్ అయి కాలు ఫ్రాక్చర్ అయిందని తెలిసిన వెంటనే భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ ఎం మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి మంగళవారం వారి ఇంటికి వెళ్లి పవన్ కుమార్ ని పరామర్శించారు. వారి తండ్రి సుదగాని శ్రీహరిగౌడ్ కి మనో ధైర్యాన్ని చెప్పారు. వీరి తో పాటు మండల ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి, ఓ బి సి మండల అధ్యక్షులు మరియు కూరెళ్ళ శక్తి కేంద్రం ఇంచార్జ్ బండి ఉప్పలయ్య గౌడ్, కూరెళ్ళ గ్రామ బూత్ అధ్యక్షులు నిమ్మల నరసింహ, నార్కట్పల్లి సహదేవ్, బీజేవైఎం మండల నాయకులు కందుల సంతోష్ కుమార్, నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి నివాళులార్పించిన కాటం వెంకటేశం



**చిట్యాల, జులై 25 (మనం న్యూస్ ):** చిట్యాల కేబుల్ ఆపరేటర్ ఎమ్మెస్ ఓ వాసా విద్యాసాగర్ మోహన్ తల్లి వాస శేఖర్మ్మ అనారోగ్యంతో మరణించినారు వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన చిట్యాల గ్రామీణ కేబుల్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు కాటం వెంకటేశం వారి వెంట బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్, కొల్లూరి శ్రీనివాస్ చారి, సల్ల రాజు, కొసనం అశోక్ పాల్గొన్నారు.

## లిఫ్టు కూలి మైహోమ్ సిమెంట్ లో ప్రమాదం.



**మేళ్లచెరువు, జులై 25(మనం న్యూస్ ):** మేళ్లచెరువు మండలం మై హోమ్ సిమెంట్ లో ఇటీవల నూతనంగా నిర్మిస్తున్న యూనిట్-4 ప్లాంట్ వద్ద ప్రమాదం జరిగింది. 500 అడుగుల ఎత్తులో కాంక్రీట్ వర్క్ చేస్తుండగా లిఫ్ట్ కూలి కిందపడిన కాంట్రాక్ట్ కార్మికులు మృతి చెందినా అరవింద్ సింగ్ (32) మృతి చెందగా, అదే టైంలో ఆ లిఫ్ట్ పై ముగ్గురు వ్యక్తులు పనిచేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది మిగతా ఒక్కరికీ తీవ్ర గాయాలు అయినవి. వారిని హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. వీరంతా ఉత్తర ప్రదేశ్ బీహార్ రాష్ట్రాలకు చెందిన వారు. ఈ విషయాన్ని కోదాడ డి.ఎస్.పి ప్రకాష్ తెలియపరిచారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల జిల్లా అధికారి జీసీడిఓను సస్పెండ్ చేయాలి



**అడవిదేవులపల్లి, జులై 25, (మనం న్యూస్ ) :** భరత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర అడవిదేవులపల్లి మండల కేంద్రానికి మంగళవారం చేరుకోవడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలం కేజీబీవీ పాఠశాలకు నూతన భవనాన్ని త్వరగా ప్రారంభించాలని కోరినారు . ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 70% నోటు పుస్తకాలు వచ్చిన స్వయంగా ఎంఈఓ చెప్పిన విద్యార్థులకు పంచకుండా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్నారని అన్నారు.నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్ఓ లపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన కమిటీ వేసి సమగ్ర విచారణ చేపట్టాలని అన్నారు.కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో ఉన్న అవినీతి అక్రమాలను అరికట్టి, తక్షణమే నల్గొండ జిల్లా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల జిల్లా అధికారి జిసిడిఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసినారు.అదేవిదంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలలకు వచ్చే విధంగా %వీజూ ణజూ% లు పర్యవేక్షించి సకాలంలో పాఠశాలకు రాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదా నాయక్, లక్ష్మణ్,రమేష్,శివ శ్రావణ,మహేష్, జగన్,స్వామి,తరుణ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అన్నప్రాసన సీమంత వేడుకలు



**అడవిదేవులపల్లి, జులై 25, (మనం న్యూస్ ):** పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అడవిదేవులపల్లి మండలంలోని మొల్కచర్ల,బాలాజీ తండా,నల్లమిట్ట తండా అడవిదేవులపల్లి3వ అంగన్వాడి కేంద్రాలలో అన్నప్రాసన సీమంత వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎం రమాదేవి ఎం రాణి ఎన్ శ్రీదేవి ఎం జ్యోతి గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

## పల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ.

**మునుగోడు, జులై 25 (మనం న్యూస్) :** మండల పరిధిలోని పలివెల కిష్టాపురం గ్రామంలో పల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నేషనల్ మెరిట్ మినీ స్కాలర్షిప్ సాధించిన విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదివే విద్యార్థులు మా పల్ రెడ్డి పౌండేషన్ ఉపయోగించుకొని చదువులో ముందుకు పోవాలని కోరారు నరసింహారెడ్డి పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు పెరిక నరసింహ ఉపాధ్యాయులు దత్తేశ్వర్ యాదయ్య అక్షయ్ దామోదరరెడ్డి అసుంత గార్లు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి అతి పెద్ద రంగులు మార్చే ఊసరవెల్లి

**– బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి అనిల్ కుమార్..**

**మోత్కూర్, జులై 25 (మనం న్యూస్)**

రేవంత్ రెడ్డి బలుపుతో సీఎం కెసిఆర్ ను మరియు హరీష్ రావును ఏరు దాటాక తెప్ప తగిలేసే ఊసరవెల్లులుగా అభివర్ణించడాన్ని తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా ఆయన మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రపంచంలో అతిపెద్ద రంగులు మార్చే ఊసరవెల్లి అని, అనేక రంగుల కండువాలు మార్చి ఆయన మాట్లాడుతున్న మాటలు తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని టిడిపిలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాశనం కావాలని తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడి ఇప్పుడు కాంగ్రెస్ లో చేరి మిగతా పార్టీలు నాశనం కావాలని అంటూ దొంగే దొంగది అన్నట్లు తానే ఊసరవెల్లి ఐ మిగతా వారిని అనడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.కమ్యూనిస్టులను రెచ్చగొడుతూ బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకం చేయాలని రేవంత్ రెడ్డి ఎన్ని పన్నాగాలు పన్నిన అది సఫలం కాదని అన్నారు



## త్రిపురారం మండలం దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**త్రిపురారం,జులై 26 మనం న్యూస్ :** ఈరోజు ఎడవెల్లి వల్లపురెడ్డి సతీమణి నీహారిక రెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి, డిసిసి సహాయ కార్యదర్శి అల్లంపల్లి జనయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవికుమార్, ఎంపీటీసీ చిలుముల శ్రీను, డీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కూరపాటి సైదులు, సీనియర్ నాయకులు సింగం వెంకటయ్య, గంగుల సూరయ్య, గుండెబోయిన రామూర్తి యాదవ్, సింగం దుర్గయ్య లు పాల్గొన్నారు.

## అధిక ఫీజులను నియంత్రించాలి : మాదగోని నరేందర్ గౌడ్

**మునుగోడు జులై 25 (మనం న్యూస్) :** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు స్కూల్ లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు అని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదగోని నరేందర్ గౌడ్ అన్నారు అదే విధంగా స్కూల్ లో బోర్డు పై తరగతి అను సంధాన%శీ%గా బోర్డ్ పై ఫీజు వివరణ పెట్టాలని మరియు %దీజ .ూజ.ూు%.మెనార్టీ విద్యార్థులకు 50/ శాతం సీట్లు కేటాయించాలని కోరారు ప్రవేటు స్కూలు యాజమాన్యం వారి ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నారు దాని వలన విద్యార్థులు విద్యను అభ్యసించలేకపోతున్నారు ప్రైవేటు స్కూల్ ఫీజులు పాఠ్య పుస్తకాలు స్కూల్ డ్రెస్ నోట్ బుక్ ఫీజులు నియంత్రచాలని కోరారు కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నేరటి మల్లేష్ యాదవ్ బీసి సంఘం జిల్లా నాయకులు అక్కెనపల్లి సతీష్ రామ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**త్రిపురారం, జూలై 26 మనం న్యూస్:** ఈ రోజు త్రిపురారం మండల కేంద్రం లో, పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తానని తొమ్మిది సంవత్స రాల క్రితం హామీ ఇచ్చిన కెసిఆర్ తెరాస ప్రభుత్వం ఇప్పటి వరకు త్రిపురారం మండలం లో కనీసం ఒక్క ఇల్లు కూడా నిర్మించకపోవడం తో త్రిపురారం మండల కేంద్రం లో బీజేవైఎం మండల మాజీ అధ్యక్షులు పొనుగోటి హరీష్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. పొనుగోటి హరీష్ మాట్లాడుతూ కెసిఆర్ హామీలలో ఒక్కటి కూడా పూర్తి గా నిర్వహించలేదు అని, పాత హామీలు నెరవేర్చకుండా అవసరం ఉన్నప్పుడల్లా కొత్త హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలని మోసం చేస్తున్నారని అలాగే తొమ్మిది ఏండ్ల క్రితం పేద వారికి ఇండ్లు నిర్మించి ఇస్తా అని రెండు పర్యాయాలు అధికారం లోకి వచ్చిన ఇంత వరకు అ హామీని అమలు చెయ్యలేదని దాని వల్ల ఇండ్లు లేని పేదవారు అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అందువల్ల తక్షణమే అర్హులు ఐనా వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు సమర్ధపు నర్సింహా, పెద్దదేవులపల్లి శక్తి కేంద్రం ఇంచార్జ్ కొప్పు సోమయ్య, త్రిపురారం శక్తి కేంద్రం ఇంచార్జ్ రెమాడాల రమేష్, మెరుగు మహేష్, చెదురుపల్లి శ్రీనివాస్, వల్లపూదాసు హుస్సేన్,కోటూరి వెంకటేశ్వర్లు, మామిడి మహేష్, బోస్క నాగరాజు, వినోద్, సంపత్,రేమాడాల మహేష్, చిత్రాల వెంకటేష్,సింగం శంకర్, సోమనబోయిన శివ, కడమంచి శివ, బొల్లంపల్లి శ్రీకాంత్, జంపాల రమేష్, పుట్టల సైదులు,అంబటి మహేష్, బ్రాహ్మతేజ, సాయి సింగం మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**అడవిదేవులపల్లి, జులై 25, (మనం న్యూస్ ):** మండల పరిధిలోని కొత్తనంది కొండ గ్రామంలో ప్రత్తి పంటలను మంగళవారం మిర్యాలగూడ ఏడీఏ పోరెడ్డి నాగమణి సందర్శించి పరిశీలించినారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రత్తి పంటలో అంతర కృషి చేసి కలుపు మొక్కలను తీసివేసుకోవలని,అలాగే మొదటి దశ ఎరువులను మంచి పదునులో వేసుకోవాలని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.అర్చన ఏఈఓ రావుల నరేష్, మరియు రైతులు స్వామి,జైరాం,రంగ తదితరులు పాల్గొన్నారు

## విఆర్ఏలను రెగ్యులరైజ్ చేసినందుకు కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**– గన్నేబోయిన శ్రీనివాస్ యాదవ్ జిల్లా అధ్యక్షుడు**

**పెద్ద అడిశర్లపల్లి, జూలై 25(మనం న్యూస్) :** వీఆర్ఏలను రెగ్యులర్ చేస్తూ జీవో జారీ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం అంగడిపేట స్టేజి వద్ద వీఆర్ఏలు పాలభిషేకం చేశారు.పదవ తరగతి వారికి అటెండర్,12 తరగతి వారికి రికార్డు అసిస్టెంట్,డిగ్రీ పైన చదువుకున్న వారికి జూనియర్ అసిస్టెంట్ మరియు 61 ఏళ్ల వయసు పైబడిన వారికి వారి వారసులకు అర్హత ఆధారంగా పదోన్నతులు ఇవ్వడాన్ని సంతోషం వ్యక్తం చేస్తున్నామని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో నరసింహ,రవి, రాజయ్య, రమణ, ఎర్ర వెంకటయ్య, అనిలు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## మాదిగల విశ్వరూప మహాసభకు లక్షలాదిగా తరలిరండి:మామిడి కరుణాకర్ మాదిగ



**కోదాడ,జులై 25 మనం న్యూస్:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కోదాడ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ఎమ్మెస్ జూనియర్ కళాశాలలో పందిటి నవీన్ కుమార్ మాదిగ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాదిగ విద్యార్థి సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ మామిడి కరుణాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఎస్సీ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ తొమ్మిది సంవత్సరాలు అవుతున్న వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేయకపోవడాన్ని నిరసిస్తూ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ గారి నిర్ణయం మేరకు ఆగస్టు రెండో వారంలో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభకు లక్షలాదిగా విద్యార్థులు త ం లి రా వా ల ని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎంఎస్పి పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపూరి రాజు మాదిగ,ఎల్ హెచ్పిఎస్,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు భూక్య రవి నాయక్,ఎంఎస్పి పార్టీ కోదాడ పట్టణ ఇంచార్జ్ కలకొండ రామ్ కుమార్ మాదిగ,ఎంఆర్పిఎస్ పట్టణ ఇంఛార్జిఏపూరి సత్యరాజు మాదిగ,దున్న గోపి మాదిగ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి అధికారుల సాయం



**గుండాల:** మండలంలోని నూనెగూడెం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు మండల కేంద్రానికి చెందిన పాలడుగు అరవింద్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మంగళవారం రోజున మృతుని కుటుంబ సభ్యులకు ప్రభుత్వ అధికారులు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ జనార్ధన్ గ్రామపంచాయతీ కార్యదర్శులు రమేష్ శ్రీనివాస్ దయాకర్ బాలలక్ష్మి సరిత తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల సహాయం



**గుండాల :** మండల కేంద్రానికి చెందిన శ్రీపతి మధు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం రోజున మృతుని కుటుంబ సభ్యులకు పూర్వ విద్యార్థులు 52 వేల రూపాయలను ఆర్థిక సాయం గా అందజేశారు ఈ కార్యక్రమంలో ఎండి ఖలీల్ ఎండి షర్ఫుద్దీన్ చిందం ప్రకాష్ రమేష్ శ్రీహరి ఆంజనేయులు తదిత్తరుల్లు పాలొన్నారు

## నూతన విద్యుత్ ఏఈ గా బాధ్యతలు చేపట్టిన మణిదీప్‌ను ఎంపీపీ సలహాదారుడు పోగల రాజు సన్మానించారు



**మాడుగులపల్లి:** మండలం నూతన విద్యుత్ ఏఈ గా బాధ్యతలు చేపట్టిన మణిదీప్ ను మాడుగులపల్లి మండల ఎంపీపీ గౌరవ సలహాదారు పోకల రాజు సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడుగుల పల్లి మండలం ఏర్పాటు జరిగి దాదాపు 8 సంవత్సరాలు కావస్తున్నది. ఇప్పటివరకు మండలానికి ప్రత్యేక విద్యుత్ ఏ ఈ లేక మండల ప్రజలు పలు ఇబ్బందులకు గురైనారు. ఈరోజు ఆ సమస్య తీరనున్నది మండలానికి ప్రత్యేక ఏఈ ని ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రిని అదేవిధంగా మా మండల ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు , కంచర్ల భూపాల్ రెడ్డి ,నోముల భగత్ కి, మా మండల ప్రజల ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు .మండలం మూడు నియోజకవర్గాల పరిధిలో ఉన్నందున మండలానికి వచ్చిన ఏఈ కూడా నిబద్ధతతో పని చేసి అందరికీ తగు న్యాయం చేయాలని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు తీగల జాన్ శాస్త్రి వేములపల్లి మండల ఏఈ శ్రీకాంత్ రెడ్డి విద్యుత్ సిబ్బంది విద్యుత్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఉరితాడే శరణ్యమా...



**వేములపల్లి జూలై 25 ( మనం న్యూస్ ):** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు గత 20 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వము స్పందించకపోవడం పట్ల కార్మికులు ఉరి తాళ్లతో వినూత్న పద్ధతిలో తమ నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరసన దీక్షలో జేఏసీ మండల అధ్యక్షుడు పాల్వాయి సైదులు మాట్లాడుతూ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో గ్రామపంచాయతీ కార్మికులు సైతం తమ పాత్ర పోషించారని, బంగారు తెలంగాణ రాష్ట్రంలో తమ బతుకులు భారంగా మారాయని చివరికి ఉరుతాడే తమకు శరణ్యమైందని తమ ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి విధులకు హాజరయ్యేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నరసయ్య, పుట్టల శీను, శాంతి కుమార్, ఎస్.కె పాషా, పుల్లమ్మ, లక్ష్మి ,జానయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో సామాన్లు దగ్ధం...

**నాగార్జునసాగర్ జూలై 25 మనం న్యూస్ :**



నాగార్జునసాగర్, పైలాన్ కాలనీ రామాలయం వీధిలో గడియారాలు రిపేరు చేసే అజీముద్దీన్ ఇంటిలో సోమవారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంటిలోని ఫ్రిజ్ ,కూలర్ ,ఇంటిలోని దుస్తులు,ఇతర సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతి అయ్యాయి. సకాలంలో సంఘటనను తెలుసుకొని చుట్టుప్రక్కల ప్రజలు చేరుకొని మంటలను అదుపు చేయడంతో భారీ ఆస్తి నష్టం జరగకుండా నివారించారు. దీంతో సుమారు 50 వేల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు తెలిపాడు .గత రెండు నెలల కాలంలో ఒకే ప్రాంతంలో మూడు గృహాల్లో విద్యుత్ షార్ట్ జరిగి సామాగ్రి కాలిపోవడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈమధ్య కాలనీలో విద్యుత్ సరఫరా ఒక్కసారిగా ఎక్కువ కావడం, అంతలోనే తక్కువ కావడంతో ఇటువంటి అప్ అండ్ డౌన్ పరిస్థితుల వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చూసి చూడనట్లు ఉంటున్నారని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే విద్యుత్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి పది వేయిల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్



**మాడుగులపల్లి జూలై 25 ( మనం న్యూస్ ):** నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం అభంగాపురకి చెందిన బండి సతీష్ ఇటీవల యాక్సిడెంట్ లో మరణించిన విషయాన్ని తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంభానికి ఆర్దిక సహాయంగా పది వేయిల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ ఆయనతో పాటు బిఆర్ఎస్ పార్టీ మాడ్గులపల్లి మండల యూత్ ఉపాధ్యక్షులు కడియం సైదులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బూర జనార్దన్, పగిల్ల సైదులు, జిల్లా మట్టయ్య, బిఆర్ఎస్వి నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు కుంటిగొర్ల రాజశేఖర్, కర్ణాకర్, బిఆర్ఎస్వి త్రిపురారం మండల మాజీ అధ్యక్షుడు షేక్ అలీ, సుధాకర్, పసుల మహేష్, నరేష్, మధు, రాజు, బిక్షం, అశోక్, గోవర్ధన్, ముద్ద నవీన్, పెద్దిబోయిన రాజు మరియు తదితరులు పాల్గొన్నారు..

## డీసీసీ అధ్యక్షుడిగా సంజీవరెడ్డిని నియమించాలి

**గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అండెం సంజీవరెడ్డిని నియమించాలని గుండాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి అన్నారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను విస్మరించి ఒంటెద్దు పోకడతో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తో ఉన్న వ్యాపార సంబంధాలను దృష్టిలో పెట్టుకొని బి ఆర్ ఎస్ పార్టీ లో చేరినట్లు తెలిపారు యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అండం సంజీవరెడ్డిని నియమించాలని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరుతున్నట్లు తెలిపారు.



# డిమాండ్లను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



**నడిగూడెం, జూలై25(మనం న్యూస్):** గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావుకు వినతి పత్రం అందజేశారు. మంగళవారం మండలంలోని జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజాసంఘాల మండల కన్వీనర్ బెల్లకొండ సత్యనారాయణ గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లతో కూడిన వనతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్నారని చాలీచాలని వేతనంతో దుర్భరమైన జీవితం గడుపుతున్నారని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మె 20వ రోజుకు చేరింది. వారి డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కలెక్టర్‌గా మీరు ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలని ఈసందర్భంగా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిమట నాగరాజ్, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు పంటలు పండించే బీఆర్‌ఎస్‌ను మూడోసారి గెలిపించాలి



**నడిగూడెం, జూలై25(మనం న్యూస్):** మూడు పంటలు పండించే బీఆర్‌ఎస్‌ను మూడోసారి గెలిపించాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం రైతులకు ఉచిత కరెంట్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండలంలోని రత్నవరం గ్రామంలోని రైతు వేధిక వద్ద రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో పేలిపోయే ట్రాన్సాఫార్మర్స్, కాలిపోయే మోటార్లు అని వ్యవసాయం చేయాలంటే రైతులు ఎంతో ఇబ్బందులు పడేవారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు 3గంటల కరెంట్ సరిపోతంటున్నారని రైతులు ఆలోచించాలన్నారు. 3గంటల కరెంటు అందించే పార్టీ కావాలా 3పంటలకు 24గంటల ఉచిత కరెంట్ అందించే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలో ఆలోచన చేయండని కోరారు. కాంగ్రెస్ నేతలు అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, సొసైటి ఛైర్మన్ గోసుల రాజేష్, పుట్టా రమేష్, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, పాలడుగు ప్రసాద్, సురేష్, ప్రసాద్, ఆంజనేయులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వీఆర్‌ఏలు



**జాజిరెడ్డిగూడెం, జూలై25(మనం న్యూస్):** వీఆర్‌ఏలకు పే స్కేల్‌లో జీవో అమలు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు చేడే అశోక్‌కుమార్, ఉపాధ్యక్షురాలు పి. సంధ్యారాణి, కార్యవర్గ సభ్యులు ఎన్. వీరేష్, విజయ్, బి. కవిత, జిల్లా కోకన్వీనర్ చింతల వీరయ్య, ఆర్.సందయ్య, శ్రీనివాస్, అనందం, సతీష్, సలీంపాష, నవ్య, ఫరీనా, పుల్లమ్మ, సుభద్ర, రామలుమ్మ, శోభ, సరిత, శివ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువ నాయకుడు మల్లేష్‌యాదవ్ జన్మదిన వేడుకలు



**జాజిరెడ్డిగూడెం, జూలై25(మనం న్యూస్):** యువ నాయకులు నాగారంబంగ్లా బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్ జన్మదిన వేడుకలను నాగారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. యువకులు అందరు కలిసి కేక్‌కట్ చేసి బాణసంచా పేల్చి మిఠాయిలను పంచారు. ఈకార్యక్రమంలో ప్రవీణ్, సత్యం, శ్రావణ్, మహేష్, ప్రవీణ్, యాదగిరి, సురేష్, మురళి, బాను, శ్రీకాంత్, బన్ని, పండు, జమాల్ షరీఫ్, ప్రశాంత్, అజయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**జాజిరెడ్డిగూడెం, జూలై25(మనం న్యూస్):** ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశభ్రంగా ఉంచుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండలం ఉయ్యాలవాడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మాకంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై హరితహారం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు కళాబృందంచే కళా ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డ ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, వంటెపాక ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ తండాలో ఘనంగా శీతల పండుగ వేడుకలు



**అడవిదేవులపల్లి, జులై 25, (మనం న్యూస్ ):** అడవిదేవులపల్లి మండలం మొలకచర్ల గ్రామపంచాయతీ బాలాజీ తండాలో మంగళవారం ఘనంగా శీతల పండగ వేడుకలు.. నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా పడుతూ ఉండడంతో పంటలు పుష్కలంగా పండాలని కోరినారు.పశువు సంపద బాగుండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు .అదేవిధంగా బంజారాలు ప్రతి ఏటా సాంప్రదాయంగా ఈ యొక్క శీతల పండగ జరుపుకుంటామన్నారు. శీతల భవాని తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు కోరుకున్నారు... ఈ కార్యక్రమంలో గిరిజన మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.